## కుల సంఘం భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. అన్ని మతాలతో పాటు అన్ని కులాలకు సమూచిత గౌరవం కల్పించింది. కుల సంఘాల కోసం నిర్మించిన భవనాలు సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ ప్రతీకలుగా నిలుస్తున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎస్డీఎఫ్ నిదులు రూ. 2.50 లక్షలతో విశ్వబ్రాహ్మణ సంఘం, ఎల్లమ్మ ఆలయం వద్ద సీడీపీ నిధులు రూ.6.50 లక్షలతో నిర్మించిన గౌడ సంఘం నూతన భవనాలను డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దావా వసంత, ఎమ్మెల్సీజీవన్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ మహేష్, ఉప సర్పంచ్ చంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 08 సంచిక :299 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శుక్రవారం 02-02-2024 పేజీలు:4 వెల: 2.00


## శాసనసభ్యుడిగా ప్రమాణం చేసిన కేసీఆర్.. హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..



హైదరాబాద్,శాసనసభ సభ్యుడిగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఛాంబర్‌లో సభాపతి గడ్డం ప్రసాద్ కేసీఆర్‌తో ప్రమాణం స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా అసెంబ్లీకి భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు తరలివచ్చారు. నవంబర్‌లో నెలాఖరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ శాసనసభ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం తెలిసిందే. డిసెంబర్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించిన విషయం తెలిసిందే.అయితే, ఆ సమయంలో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పడిపోగా.. తుంటికి గాయమైంది. ఆ తర్వాత ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలోకి చికిత్స తీసుకొని కోలుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణం అనంతరం అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో పూజలు చేశారు. బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతగా కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎన్నుకున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

న్యూఢిల్లీ,వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు.పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బ్జడెట్ ప్రసంగంలో వెల్లడించారు.2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై



ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బ్జడెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బ్జడెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు.పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు.అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోం దని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది.

## షర్మిల పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదా...!?

అమరావతి, వైఎస్ షర్మిల అంటే ఎవరు అన్న దానికి వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఒక చిరునామా చెప్పారు. ఆమె వైఎస్సార్ కుమార్తె. ఏపీ సీఎం జగన్ సోదరి మాత్రమే అని. ఆ గుర్తింపుతోనే ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిందని ఆయన అన్నారు. ఆయన అన్నారని కాదు కానీ షర్మిల విషయం తీసుకుంటే ఆమె క్రెడిట్ తనకంటూ తీసుకోవడానికి ఏమి ఉంది అన్నది కూడా ప్రశ్నగా వస్తుంది. ఆమె జగన్ కోసం పాదయాత్ర చేశారు. జగన్ బాణాన్ని అని చెప్పుకునే ఆమె చేశారు. అలా ఆమె వైసీపీలో ఒక ప్రధాన స్టార్ కాంపెనియర్ గా ఉన్నారు అంటున్నారు. ఆమె సొంతంగా గెలిచి చూపించిన సందర్భం ఉంటే ఆమెకు కచ్చితంగా గుర్తింపు ఉండేది. కానీ ఆమె పట్టుదలగా వెళ్ళి తెలంగాణాలో పార్టీ పెట్టారు. వైఎస్సార్టీపీ అని దానికి సెంటిమెంట్ తో పేరు పెట్టారు. తన తండ్రి సేవలు ఆయన పాలన తెలంగాణాలో కూడా ఉందని, అందుకే తన తండ్రి పాలన తెస్తాను అంటూ మూడు వేలకు పైగా పాదయాత్ర చేశారు. మొత్తం 119 సీట్లకు అభ్యర్ధులను పెడతాను. ఆఖరుకు తాను కూడా పాలేరులో పోటీ చేయకుండా చాప చుట్టేశారు. అయితే గెలుపోటములు తరువాత షర్మిల పోటీ చేసి ఉంటే ఆమె స్టామినా ఎంతో తెలిసేది అని అంటున్న వారూ ఉన్నారు. మరి షర్మిలను ఎందుకు కాంగ్రెస్ ఏపీలో తీసుకుని వచ్చింది అంటే ఆమె వల్ల వైసీపీ ఓట్లలో చీలిక కోసం అన్నది తెలిసిన వారికి అందరికీ అర్ధం విషయమే. షర్మిల ఏపీలో కాంగ్రెస్ అధ్యక్షుడు. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. షర్మిల ఎక్కడ నుంచి పోటీ చేస్తారు అన్నది పెద్ద ప్రశ్న. ఒకవేళ పోటీ చేసినా ఆమె గెలుస్తారా అన్నది మరో ప్రశ్న. గెలుపు సంగతి పక్కన పెడితే డిపాజిట్లు వస్తాయా అన్నది మూడో ప్రశ్న. ఇవన్నీ ఎందుకు అంటే షర్మిలతో పాటు ఆమె ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఏపీలో ఇబ్బందుల్లో ఉంది. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన కాంగ్రెస్ ని జాకీలు పెట్టి లేపినా ఈ రెండు నెలలలో లేచి కూర్చునే సీన్ అయితే లేదు. ఇక మొత్తం 175 సీట్లకు అభ్యర్థులు కాంగ్రెస్ కి దొరుకుతారా అన్నది కూడా కీలకమైన ప్రశ్న. ఎందుకంటే 2019లో జనసేన కూడా మొత్తం సీట్లకు పోటీ చేయలేకపోయింది. 137కే ఆ పార్టీ పోటీ చేస్తే డిపాజిట్లు వచ్చినవి ఏడో ఎనిమిదో. పవన్ కళ్యాణ్ అంటే సినీ గ్లామర్ ప్లస్ బలమైన సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నారు. అయినా ఆయన పార్టీ పెర్ఫార్మెన్స్ అలా ఉంది. ఇక కమ్యూనిస్టులతో పాటు బీఎస్పీతో పొత్తు పెట్టుకుంటేనే పవన్ రెండు చోట్ల గెలవలేదు. ఇపుడు షర్మిల గెలవడం సాధ్యపడుతుందా అన్నది ప్రశ్న. ఆమె పులివెందుల నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తారు అని ప్రచారం సాగుతోంది. కానీ పులివెందులలో వైఎస్ జగన్ ఉన్నారు. ఆయనకు 2019లో తొంబై వేల భారీ మెజారిటీ దక్కింది. ఈసారి



దానికంటే కొంచెం తగ్గుతుందేమో కానీ ఆయన ఘన విజయాన్ని ఎవరూ ఆపలేరు అని అంటున్నారు. పులివెందులలో కూడా ఇదే విధమైన డిస్కషన్ ఉంది. షర్మిల వచ్చి పోటీ చేసినా కొంత శాతం ఓట్లు చీలుస్తారేమో కానీ గెలుపు ఆమెకు అసాధ్యం అంటున్నారు. అయితే పులివెందులలో ఆమె పోటీ చేస్తే డిపాజిట్లు వస్తాయా అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తం రెండు లక్షలకు పైగా ఓట్లు ఉన్న ఈ నియోజకవర్గం మొదటి నుంచి ఏక పక్షం , వైఎస్ కుటుంబ పక్షం. మరి అదే కుటుంబం నుంచి ఇద్దరు పోటీ చేస్తే వైఎస్సార్ ముద్ర ఉన్న వారికే ఓటేస్తారు. ఇది 2011లో రుజువు అయింది. వివేకా మంత్రిగా ఉంటూ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తే వైఎస్ విజయమ్మ వైసీపీ నుంచి భారీ మెజారిటీతో గెలిచారు. అయితే వివేకాకు డిపాజిట్లు దక్కాయి. కారణం ఆయన కాంగ్రెస్ లో ఎంపీగా కూడా చేసిన అనుభవం కలిగిన రాజకీయ నేతగా గుర్తింపు ఉంది. షర్మిల విషయం అలా కాదు, ఆమె ఎంతగా పులివెందుల తనది అని చెప్పినా ఆమె హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఆమెకు అక్కడ కాంగ్రెస్ మందీ మార్బలం అయితే పెద్దగా ఉండదు. అయితే జనసేన టీడీపీ మద్దతు ఇస్తే మాత్రం ఆమె కొంతవరకు పోటీ ఇవ్వగలరు. అప్పుడు డిపాజిట్లు కూడా వస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే పులివెందులలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే షర్మిల ఏపీలో ఎక్కడ పోటీ చేసినా రెండు లక్షల ఓట్లు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంలో పదివేల ఓట్లు అయినా ఆమె తెచ్చుకోవడం జరుగుతుందా అన్నది మరో ప్రశ్న. దీని మీద వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ షర్మిలకు ఎక్కడా కూడా డిపాజిట్లు రావు అని జోస్యం చెప్పారు. అసలు కాంగ్రెస్ పార్టీకే ఏపీలో ఎక్కడా డిపాజిట్లు వచ్చేది లేదని ఆయన అన్నారు. మొత్తానికి షర్మిలకు ఏపీ ఎన్నికల్లో పోటీ చేయడం, తాను అయినా గెలవడం అతి పెద్ద సవాల్ అని అంటున్నారు.

## ఎలాంటి ప్రయోజనం లేదు..బడ్జెట్‌పై కాంగ్రెస్ విమర్శ



న్యూఢిల్లీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌ను (Union Budget 2024) కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కలిగించలేదని, రైతులకు, యువకులకు ఎలాంటి ప్రయోజనం లేదంటూ మండిపడ్డారు.ద్రవ్యలోటు పెరుగుదలపై కాంగ్రెస్ నాయకుడు మనీష్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి సమర్పించిన సంఖ్యలు ఈ సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో 18 లక్షల కోట్లకు పైగా నిధులు ఇవ్వని వాటిగా చూపిస్తున్నాయి. ఈ సంఖ్య మరింత పెరుగనున్నది' అని అన్నారు.కాగా, సాధారణంగా ప్రతి కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశంసించే రాజకీయ ప్రకటన మాదిరిగా మధ్యంతర బడ్జెట్ ప్రసంగం ఉందని రాజస్థాన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సచిన్ పైలట్ విమర్శించారు. న్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సాధారణ ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగించడానికి అవసరమైన నిధులు ఉండేలా చూసుకోవడానికి కేవలం పరిపాలనాపరమైన కసరత్తు మాత్రమే మధ్యంతర బడ్జెట్ అని కాంగ్రెస్ఎం పీ కార్తీ చిదంబరం అన్నారు. అంతకు మించి ఇందులో కొత్త ఏమీ లేదని పెదవి విరిచారు.

### మొరార్జీ దేశాయ్ రికార్డు సమం చేసిన సీతరామన్

న్యూఢిల్లీ, లోక్ సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. పార్లమెంట్ లో ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఆరోసారి కావడం విశేషం. 2019 జూలై నుండి ఐదుసార్లు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. దీంతో గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ తరువాత వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన అర్థిక శాఖ మంత్రిగా ఆమె అరుదైన ఘనత సాధించారు. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా 1959-1964 మధ్య ఐదు వార్షిక బ్జడెట్‌లు, ఒక మధ్యంతర బ్జడెట్‌ను సమర్పించారు. ఆయన గరిష్టంగా లోక్‌సభలో పదిసార్లు బ్జడెట్ సమర్పించారు. ఇక లోక్‌సభలో మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హాలు ఐదు సార్లు బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందిరా గాంధీ తరువాత పార్లమెంట్ లో బ్జడెట్ ప్రవేశ పెట్టిన రెండో మహిళా నిర్మలా సీతారామన్ కావడం విశేషం. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. 2014-15 నుండి 2018-19 వరకు వరుసగా ఐదు బ్జడెట్‌లను సమర్పించారు. 2019 ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ 2019-20 మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెడతారు.

## మధ్యంతర బడ్జెట్‌ను స్వాగతించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ 2024-25 ఆశాజనకంగా ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. కేంద్ర బడ్జెట్ మెరుగ్గా ఉందని స్వాగతిస్తూ ఎన్నో ఉపాధి అవకాశాలకు ఇది ఊతమిస్తుందని స్వాగతించారు. వృద్ధి ఆధారిత బడ్జెట్ అని. ఇక భారత్‌ను 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు త'మ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు.లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ సర్కార్ చిట్టచివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందని అన్నారు. గడిచిన పదేళ్లలో మహిళా సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మ హిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు.అన్ని రకాల ప్రాథమిక రికార్డు సదుపాయాల్ని సమయంలో క్రియేట్ చేస్తున్నట్లు తెలిపారు. భారత అభివృద్ధిలో దేశంలోని అన్ని ప్రాంతాలు భాగ స్వామ్యం అవుతున్నాయి. వ'న్ నేషన్ వ'న్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బ'ణం అదుపులో ఉంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం మహిళా సంఖ్య పెరిగింది. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ఆమె వెల్లడించారు.

## మధ్యప్రదేశ్‌లో శివాలయం ధ్వంసం

గుణ: మధ్యప్రదేశ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఓ శివాలయాన్ని ధ్వంసం చేశారు. గుణ జిల్లాలో ఉన్న బమోరి పట్టణంలో ఈ ఘటన జరిగింది. ఆ ఆలయంలో ఉన్న శివలింగాన్ని దుండగులు పెకిలించివేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ శివ లింగాన్ని బయట పడేసినట్లు చెప్పారు. బుధవారం రాత్రి ఈ ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన స్థానికులు ఆందోళన చేపట్టారు. పట్టణంలో రోడ్లను బ్లాక్ చేశారు. జిల్లా ప్రధాన కార్యాలయానికి 40 కిలోమీటర్ల దూరంలో బమోరి పట్టణం ఉన్నది. నిందితులను అరెస్టు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల కోసం భారీ సెక్యూర్టీని ఏర్పాటు చేశారు. బమోరి పట్టణ శివారు ప్రాంతంలో శివాలయం ఉన్నట్లు పోలీసు ఇంచార్జీ అరవింద్ గాడ్ తెలిపారు. అయిదారుగురు గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



## సంపాదకీయం

శుక్రవారం 02-02-2024

# ప్రజాసమస్యలే ఎజెండా కావాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఏసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలిసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోదీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయన్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోదీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోదీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోదీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి రావాలన్న విషయంపై కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటులోకి కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోదీ ప్రతిష్ఠ పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారతీయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోదీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోదీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోదీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి. మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోదీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోదీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి. ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్దతి. సంయమనంతో పార్లమెంట్ పద్దతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోదీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోదీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదును పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోదీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు. అలాగని మోదీని నిలువరించలేమని భావించి ముందుకు సాగడం కూడా కష్టమే. ప్రజాస్వామ్యంలో ప్రజలు కూడా విజ్ఞతను ప్రదర్శిస్తారు. వారి మనసులు గెల్చుకునే అద్భుతాలు చేయగలమన్న నమ్మకం కలిగించిన వారిని ఆదరిస్తారు.

# యుద్ధాలకు కారణం అగ్రరాజ్యాలే!

వర్ధమాన దేశాల సంపదను కొల్లగొట్టేందుకు పోటీ పడుతుంటాయి సామ్రాజ్యవాద దేశాలు! తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు, పెట్టుబడిదారీ దేశాలు ముదిరి సామ్రాజ్యవాద దేశాలుగా విస్తరిస్తున్నాయి. అవి ఆయా దేశాల్లో తమ అనుకూల ప్రభుత్వాలను బలపరుస్తూ అడ్డం తిరిగిన వాటిని కూల్చేస్తుంటాయి. ఈ విద్యలో ప్రపంచాగ్ర రాజ్యంగా ఆరితేరింది అమెరికా! "ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, పౌర హక్కులను, పవిత్ర ఆశయాలుగా" తమ రాజ్యాంగంలో పొందుపరచుకొన్న అమెరికా, కారుచవకగా చమురును కొల్లగొట్టేందుకు అరబ్బు దేశాల్లో మాత్రం తాము చెప్పుచేతల్లో వుండే నియంతలను ప్రోత్సహిస్తూ, అక్కడి ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేతకు తోడ్పడుతుంది. తాను పెంచి పోషించిన నియంతలు, ఉగ్రవాదులైనా సరే తమకడ్డం తిరిగినప్పుడు తన మీడియా వాళ్ళను భయంకర నియంతలుగా, లోకకంటకులుగా డప్పువేయించి మరీ హతమార్చి అమెరికా! 1. ఉదా? గతంలో ఆఫ్ఘనిస్తాన్‌నుండి రష్యాను వెళ్ళగొట్టేందుకు బిన్ లాడెన్ బహుమతిని ఆల్‌ఖైదాను పోషించిన అమెరికా, అది బూమరంగై తన 'ట్విన్ టవర్స్'ను కూల్చాక, వేటాడి మరీ బిన్‌లాడెన్‌ను హతమార్చింది! అలాగే ఆయా దేశాల్లో తమ వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చడానికైనా వారి నేతలను హతమార్చడానికైనా వెనుకాడదు అమెరికా!అందుకు తననడ్డుకునే ఐరాస తీర్మానాలనైనా, మెజారిటీ దేశాల అభ్యంతరాలనైనా, అంతర్జాతీయ న్యాయ స్థానాల తీర్పులనైనా, తన 'వీటో' పవర్‌తో జాన్‌దేవ్ అంటుంది అమెరికా! 2. ఉదా? ఒక దేశంపై బలప్రయోగానికి, మరో దేశం సొంత నిర్ణయంతోనే కాదు. ఆ దేశపు ప్రతిపక్ష పార్టీ సహాయాన్ని అర్థించినా సరే ఆ దేశంపై సైనిక జోక్యానికి పూనుకోరాదుగాక, పూనుకోరాదు" అని నికరాగువా 1986లో తీర్పు నిచ్చింది అంతర్జాతీయ న్యాయస్థానం! 3. ఉదా? 'రక్షించవలసిన బాధ్యత' అన్న అమెరికా లేదా మిత్రదేశాల సిద్ధాంతాన్ని, సుదీర్ఘ చర్చల అనంతరం ఐరాస జనరల్ అసెంబ్లీ 14 సెప్టెంబర్ 2009 న తిరస్కరించింది! 3. ఉదా? 'మానవ జోక్యపు హక్కు' అను అమెరికా కూటమి వాదన ఐరాస చట్టాలకు విరుద్ధమంటూ జి 77 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం 29- సెప్టెంబర్ 2009 న తిరస్కరించబడింది! 4) అలాగే 8 నవంబర్ 2002 న ఇరాక్‌లో అమెరికా జోక్యాన్ని 5). 17 మార్చి 2011న లిబియాలో అమెరికా జోక్యాన్ని తిరస్కరించింది ఐరాస! అయినా సరే తన చమురు దోపిడీని అడ్డుకొంటున్న ఇరాక్ నేత సద్దాం హుస్సేన్‌ను, లిబియా నేత గడాఫీని కిరాతకంగా హతమార్చిన అమెరికా! క్యూబా నేత ఫెడరల్ కాస్ట్రో వగైరా నేతలపై పలు హత్యా ప్రయత్నాలు చేసింది. "నియంతృత్వ ప్రభుత్వాలు తమ ప్రజలపై దమనకాండను చేస్తుంటే, అంతర్జాతీయ సమాజానికి నివారించే బాధ్యత లేదా" అని దబాయిస్తూ సిరియాలో కొరుకుడు పడని 'బషర్ అసద్' ప్రభుత్వ కూల్చివేతకూ సిద్ధమైంది. అమెరికా అరాచకాలలో కొన్ని మాత్రమే ఇవి!ప్రపంచ చమురు నిక్షేపాల్లో 66% మధ్యధరా ప్రాంతంలోనే వున్నాయి. పాలస్తీనాతో సహా అక్కడున్నవన్నీ అరబ్ దేశాలే! రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ మారణకాండ, ఐరోపా దేశాల దాడులతో తల్లడిల్లిన యూదులు, తమ పూర్వుల నివాసమంటూ పాలస్తీనాకు చేరి, అరబ్బుల ఆశ్రయం పొందారు. బ్రిటన్ సహకారంతో పాలస్తీనాలోనే ఒక ప్రక్కన యూదు రాజ్యాన్ని (ఇజ్రాయెల్‌ను) నెలకొల్పుకున్నారు. దేశ దేశాలలో సంపాదించిన ధనరాసులతో అరబ్బుల వేలాది సాగు భూములను కారుచవకగా కొన్నారు. క్రమంగా ఐరాస నిర్దేశించిన సరిహద్దులను కూడా అతిక్రమించి ఐరాస పరిధిలోని జెరూసలేంతో సహా 78% పాలస్తీనాను దురాక్రమించింది ఇజ్రాయెల్. వారికి ఆశ్రయమిచ్చిన లక్షలాది అరబ్బులను పారద్రోలి, చంపి, మిగిలిన వాళ్ళను గాజా, వెస్ట్‌బ్యాక్ పట్టణాలలో కుక్కి, వాళ్ళు బయటకు రాకుండా 'ఐరన్ డోమ్' స్మార్ట్ కంచెను నిర్మించింది ఇజ్రాయెల్! హమాస్ ఉగ్రవాదులను హతమార్చడమే మా లక్షమంటూ గాజాపై నిర్విరామంగా బాంబుల వర్షం కురిపిస్తున్నది ఇజ్రాయెల్. నాడు హిట్లర్ మారణకాండకు బలైన యూదుల వారసులు నేడు అంతకన్నా కిరాతకంగా అరబ్బులను హతమార్చడం శోచనీయం! ఇప్పటికి 25 వేల మంది చనిపోగా, 65 వేల మంది క్షతగాత్రులయ్యారు.ఐరాసలో ఇజ్రాయెల్ అమానవీయ మారణకాండను, అమెరికా, దాని మిత్రులు 40 దేశాలు సమర్థించినా 153 దేశాలు తీవ్రంగా ఖండించాయి. గాజాపై ఇజ్రాయెల్ దారుణ మారణకాండను, మధ్యంతర ఉత్తర్వుల ద్వారానైనా ఆపవలసిందిగా దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం అభినందనీయం! అయినా సరే ఉగ్రవాదుల నిర్మూలన కోసమే ఇజ్రాయెల్‌ను సమర్థిస్తున్నామంటూ సమర్థించుకొంటున్నది అమెరికా! అదే నిజమైతే 1990లోనే ఐక్యరాజ్య సమితి 'టెర్రరిస్టు స్టేట్' గా ప్రకటించిన ఇజ్రాయెల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయం ఎందుకు చేస్తోంది అమెరికా? పైకి ఏం చెప్పినా అరబ్ దేశాలు మధ్యలో తమ మిత్రు దేశం ఇజ్రాయెల్ బలపడితే, అది తమ చమురు దోపిడీకి రహదారిగా తోడ్పడుతుందన్నదే అమెరికా ఆంతర్యం!హమాస్ ఉగ్రవాదులను హతమార్చినందుకు మా దాడులు అంటున్నాజా, వెస్ట్ బ్యాంకులలోని అరబ్బులను హతమార్చి, పారద్రోలి, పాలస్తీనాను సంపూర్ణ యూదు రాజ్యంగా



రూపొందించుకోవాలన్న ఇజ్రాయెల్! అమెరికా, ఇజ్రాయెల్ అరాచకాలే ఈ వాస్తవాన్ని వెల్లడిస్తున్నాయి.యాసర్ ఆరాఫత్ వగైరాల శాంతియుత పోరాటాలను కూడా అణచివేసింది ఇజ్రాయెల్. ఐరాస, అంతర్జాతీయ న్యాయ స్థానాలు సైతం అసహాయులుగా మారిన నేపథ్యంలోనే తలుపులన్నీ మూసికొట్టబోతే పిల్లే, పులిలా తిరగబడిన విధంగా, పాలస్తీనా విముక్తి కోసం తిరగబడ్డ గెరిల్ల యోధుల బృందమే హమాస్. అట్టి హమాస్ మిలిటెంట్లు 5 వేల మందిని బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నది ఇజ్రాయెల్. వాళ్ళను విడిపించుకునే లక్షంతో గత అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగింది హమాస్! 253 మంది ఇజ్రాయెల్ సమాచారాన్ని బందీలుగా గాజాకు తీసుకెళ్ళి మా మిలిటెంట్లను వదలండి, మీ అధికారులను వదులుతామని బేరంపెట్టింది హమాస్! అందుకు విభేదించిన ఇజ్రాయెల్ అమెరికా అండతో గాజాపై బాంబుల వర్షం కురిపిస్తూనే వుంది!ఇప్పటిదాకా 'ఇది పాలస్తీనా సమస్య గదా, మనకెందుకనుకొంటున్న అరబ్ దేశాలకూ జ్ఞానోదయమవుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. 1) ఇజ్రాయెల్ మారణ కాండకు తాళలేక, గాజా, వెస్ట్‌బ్యాంకుల అరబ్బులు కూడా తమ దేశాలు నాశ్రయిస్తే,అది వారికి మరింత భారమవుతుందనీ 2) పాలస్తీనీయులను పారగొడుతున్నా సరే మిన్నకుంటే రేపు తమ దేశాలపై కూడా ఇజ్రాయెల్ దాడికి ఊతమిచ్చినట్లు కాగలదనీ 3) అరబ్ దేశాల మధ్య గల షియా, సున్నీ జాతి వైరాలను కూడా అమెరికా సొమ్ము చేసుకుంటుందని 4) ఇజ్రాయెల్ దూకుడు ఇలాగే కొనసాగితే అది అరబ్ దేశాలన్నీ టెర్రరిజం ప్రమాదమని 5) అరబ్బులలో ఆలోచనలు తలెత్తాయి. అందుకే 1) ఎర్ర సముద్రం గుండా వెళ్ళే అమెరికా, దాని మిత్ర దేశాల రవాణా నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీలు నేరుగా ఇజ్రాయెల్ పైన, లెబనాన్‌కు చెందిన హిబ్బుల్లాలు క్షిపణి దాడులకు పూనుకొన్నాయి. 2) సౌదీ, ఇరాన్‌లు తరతరాల జాతి వైరాలను విస్మరించి సత్సంబంధాలను నెలకొల్పుకున్నాయి. 3) ఇరాన్ కూడా ఇజ్రాయెల్ నిఘా కేంద్రాల మీద తదనుకూల ఉగ్రవాద శిబిరాల మీద సర్జికల్ దాడులు చేసింది! ప్రతిగా అమెరికా, బ్రిటన్‌లు హౌతీల మీద విమాన దాడులు చేశాయి. ఈ పరిస్థితులు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తాయా అన్న భయాన్ని కలిగిస్తున్నాయి.పై సంఘటనలన్నీ 'యుద్ధాలకైనా, ఉగ్రవాదులకైనా జన్మస్థలం అగ్ర రాజ్యాల అత్యాశ. అణచివేతలేనని స్పష్టీకరిస్తున్నాయి! అందుకే "మెజారిటీ మతతత్వం, మైనారిటీ మతోన్మాదానికీ మెజారిటీ జాతితత్వం, మైనారిటీ జాతీయ ఉద్యమానికీ బీజం వేస్తాయి!' అన్నారు దర్శనిక నేత నెహ్రూ. ఈ వాస్తవాన్ని ప్రపంచ దేశాలతో పాటు ప్రధాని నరేంద్ర మోడీతో సహా భారతీయులంతా సదా గుర్తుంచుకోవాలి. అలాగే "నిరంతర అణచివేత బాధితుల్లో చావు తెగింపుకి బీజం వేస్తుంది! రోజూ చస్తూ బతకడం కన్నా బతకడం కోసం చద్దాం! అన్న తెగింపు బాధిత హృదయాలలో జ్వలిస్తే జరిగే దారుణాలను ఊహించలేము, నిరోధించలేము!" అన్నారు మరో దర్శనిక నేత కెన్నడీ! అది అక్షర సత్యమనటానికి నిదర్శనాలివే! ప్రపంచంలో కెల్లా మిక్కిలి సమర్థవంతమైన నిఘా వ్యవస్థలను అత్యంత శక్తివంతమైన రక్షణ వలయాలను కలిగి వున్న, నాడు 'ట్విన్ టవర్స్‌పై' ఆల్‌ఖైదా దాడిని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా? 2) లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన క్షిపణి నిరోధక ఐరన్ డోమ్‌ను సునిశిత రాడార్ వ్యవస్థను,అమెరికాకు దీటైన నిఘా వర్గాలను కలిగియున్న ఇజ్రాయెల్, తమ దేశంపై హమాస్ మెరుపు దాడికి దిగుతుందని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా? ప్రపంచంలో అత్యధికులు ఆకలి, అవిద్య, అనారోగ్యాలతో అలమటిస్తున్నారు. అందుకు మూలమైన ఆర్థిక అసమానతలు, వాటిని కొనసాగించడానికి అణచివేతలూ కొనసాగుతున్నంత కాలం, యుద్ధాల మారణకాండ, ఉగ్రవాదుల విధ్వంసకాండ కొనసాగుతూనే వుంటాయి" అన్నారు. కావున అగ్రరాజ్యాధినేతలతో సహా ప్రపంచ దేశాధి నేతలంతా ఆలోచించాల్సింది యుద్ధాల గురించి కాదు, తక్షణం పాలస్తీనాకు విముక్తిని కలిగించే దిశగా ఆలోచించండి! ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యాలకు భరోసా కలిగించేలా ఆలోచించండి! ఆచరించండి! తద్వారానే ప్రపంచ శాంతి ప్రవర్ధిల్లుతుంది! ప్రపంచాధినేతలారా ఇదే, ఇదే సార్వత్రిక సత్యం! "సర్వేజనా సుఖినో భవన్తు! విశ్వశాంతిర్భవేత్!"

# కాలం కలసిరాని నేతలు

హైదరాబాద్,పదవులు ఊరికే రావు. పైగా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలంటే ఆషామాషీ కాదు. కష్టపడ్డా.. కొట్లాడినా.. కాసులు పోగొట్టుకున్నా అదృష్టం కూడా ఉండాలి. బహుశా అది లేకే.. ఆ ముగ్గురు నేతలకు పదవులు అందని ద్రాక్షగా మారాయనే టాక్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం క్రియాశీలకంగా వ్యవహరించారు. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. దశలవారీగా ఉద్యమాలు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయమంతా బీఆర్ఎస్‌కు అనుకూలంగా కేసీఆర్ వెంటే నడిచారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. కోదండరాంను పక్కన పెట్టారు. ఎలాంటి పదవులు దక్కకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కోదండరాంను రాజ్యసభకు పంపిస్తారని లేందంటే ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇస్తారని ఇలా రకరకాల ప్రచారం జరిగింది. కానీ అవేవీ జరగలేదు. పైగా కేసీఆర్‌కు కోదండరాం మధ్య గ్యాప్ పెరిగింది. ఆ తర్వాత తెలంగాణ జన సమితి పేరుతో పార్టీ పెట్టారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం నామినేట్ చేసింది. కోదండరాంను ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ఇక ప్రమాణమే ఆలస్యం అనుకున్నారంతా. కానీ అంతలోనే హైకోర్ట్ ట్విస్ట్ ఇచ్చింది. ఎమ్మెల్సీల నియామకంపై బీఆర్ఎస్ నేత శ్రవణ్ హైకోర్టులో సవాల్ చేశారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై విచారణ తేలే వరకు ఎమ్మెల్సీల నియామకాలు ఆపాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ ఆదేశాలిచ్చింది. దీంతో పదవి ఇలా వచ్చినట్టే వచ్చి అలా అగిపోయింది. వ్యక్తిగత హోదాలో ప్రజల కోసం పోరాడిన కోదండరాంను.. పదవి ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. అలాగే కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌కి దురదృష్టం నీడలా వెంటాడుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి సీటు అద్దంకి దయాకర్ ఆశించారు. అక్కడ శామ్యూల్‌కి అధిష్టానం టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తామని దయాకర్‌కి హామీనిచ్చింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ కు ఛాన్స్ ఇస్తారని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం మరొకరికి ఛాన్స్ ఇచ్చింది. పదవి వచ్చినట్టే వచ్చి చేజారింది. అదృష్టం కూడా కలసి రాలేదు. దాసోజు శ్రవణ్.. నల్గొండ జిల్లాకు చెందిన నేత. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, విద్యావేత్త, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. మేధావిగా పేరుంది. మంచి వాక్చాతుర్యం, ప్రతిపక్షాలకు కౌంటర్ ఇవ్వడం, మీడియా డిబేట్‌లో పార్టీ గళం వినిపించేవారిలో దాసోజు ముందు వరుసలో ఉంటారు. ప్రజా రాజ్యం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో పని చేసిన శ్రవణ్.. తిరిగి బీఆర్ఎస్‌లో చేరికతో ఎమ్మెల్సీ అవకాశం అందిపుచ్చుకున్నారు. ప్రజారాజ్యం పార్టీలో వ్యవస్థాపక పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, అధికారిక ప్రతినిధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా, బీఆర్ఎస్ తరపున అపెక్స్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంతో ఫుల్ ఖుషీ అయ్యారాయన. అయితే గవర్నర్ కోటా కింద ప్రతిపాదించిన శ్రవణ్‌ను తమిళి సై తిరస్కరించారు. సాహిత్యం, వైజ్ఞానిక శాస్త్రం, కళలు, సమాజ సేవ రంగాల్లో అనుభవం లేదని శ్రవణ్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి నోచుకోకుండాపోయారు. ఇకపోతే ఎన్టీఆర్ సిఎంగా ఉన్న సమయంలో సీతాఫల్ మండికి చెందిన నేత నోముల ప్రకాశ్‌కు టిడిపి టిక్కెట్ ఖరారు అయ్యింది. కానీ అర్ధరాత్రి మోహన్‌బాబు రంగప్రవేశ్ చేసి ఆ టిక్కెట్‌ను తలసానికి ఇప్పించారు. తలసాని దశ తిరిగి అప్రతిహతంగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. నోముల ప్రకాశ్ అడ్రస్ లేకుండా పోయారు. తెల్గీ స్టాంపుల కుంభకోణంలో ఇరుక్కుపోయిన కృష్ణయాదవ్ తిరిగి ప్రస్థానం ప్రారంభించినా అదృష్టం కలసిరావడం లేదు. మొన్నటి ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి ఓటమి పాలయ్యారు. ఇలా ఎందరినో దురదృష్టం వెన్నాడుతూనే ఉంది.

# దొంగల భరతం పడుతున్నది భారత నేవీ..

హైదరాబాద్,వివిధ దేశాల నౌకలను హైజాక్ చేస్తూ చెలరేగుతున్న సముద్రపు దొంగల భరతం పడుతున్నది భారత నేవీ. మన నావికాదళానికి చెందిన మార్కస్ కమాండోల పేరు వింటేనే పైరేట్లు హడలిపోతున్నాయి. మూడురోజులుగా అరేబియన్ సముద్రంలో వీరోచిత ఆపరేషన్‌ను వల్ల మన నావికాదళం.. హైజాక్‌కు గురైన మూడు నౌకలను కాపాడింది. 19మంది పాకిస్థాన్, 17మంది ఇరాన్ సిబ్బందిని కాపాడారు.ఇండియన్ నేవీ ఎ న్యూఢిల్లీ, జనవరి 30: సముద్రపు దొంగల గుండెల్లో ఇండియన్ నేవీ రైళ్లు పరిగెత్తిస్తున్నది. అరేబియా సముద్రంలో తరచూ నౌకలను హైజాక్ చేస్తున్న పైరేట్ల ఆటకట్టిస్తున్నది. ఇండియన్ నేవీ అంటేనే వారు హడలెత్తిపోతున్నారు. గత మూడు రోజుల వ్యవధిలో హైజాక్‌కు గురైన వివిధ దేశాలకు చెందిన మూడు నౌకలను భారత నావికాదళం కాపాడింది. 19 మంది పాకిస్థాన్, 17 మంది ఇరాన్ సిబ్బందిని మన మార్కోస్ కమెండోలు తమ వీరోచిత ఆపరేషన్‌తో రక్షించారు. శ్రీలంక మొగదీసు తూర్పు తీరంలో హైజాక్ అయిన చేపల నౌకను మన నేవీ సిబ్బంది, శ్రీలంక సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు.


### డేరింగ్ ఆపరేషన్..

ఇరాన్ జెండాతో వస్తున్న ఒక చేపల నౌకను సముద్రపు దొంగల నుంచి ఇండియన్ నెవీ సోమవారం రక్షించింది. సోమాలియా తూర్పుతీరంలో ఈ బోటుపై సోమవారం 11 మంది సాయుధులైన సోమాలియా సముద్రపు దొంగలు దాడి చేశారు. ఎడెన్ గల్ఫ్, తూర్పు సోమాలియా సముద్ర జలాల్లో ఉన్న మన యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్రాకు ఈ సమాచారం అందడంతో హుటాహుటిన చేపలు పట్టే నౌక ఆల్ నయీమీ వద్దకు చేరుకుని హెలికాప్టర్ సాయంతో సముద్రపు దొంగలను తరిమికొట్టి అందులోని 19 మంది పాకిస్థాన్ సిబ్బంది రక్షించారు.అలాగే ఆదివారం ఎఫ్‌వీ ఇమాన్ అనే ఇరాన్ నౌకపై సముద్రపు దొంగలు దాడి చేయగా వెంటనే స్పందించి సముద్రపు దొంగల ఆట కట్టించి 17 మంది ఇరాన్ సిబ్బందిని కాపాడారు. అలాగే తూర్పు మొగాదిషులో శ్రీలంక నౌకను శనివారం ముగ్గురు పైరేట్లు హైజాక్ చేయగా భారత్ నేవీ రంగంలోకి దిగింది. శ్రీలంక నేవీతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి నౌకను విడిపించింది. గత 36 గంటల్లో అరేబియా సముద్రంలో మొత్తం 36 మంది సిబ్బందిని భారత నేవీ రక్షించారు.

### ఏమిటీ మార్కోస్ దళం?

మార్కోస్.. ఈ పేరెత్తితే చాలు.. సముద్రపు దొంగలు హడలెత్తిపోతారు. భారత్‌లోని శక్తివంతమైన ఎనిమిది కమాండో దళాల్లో మార్కోస్ ఒకటి. 1987లో ఏర్పాటైన ఈ దళంలో సుశిక్షితులైన సిబ్బంది ఉన్నారు. యూఎస్ నేవీ సీల్స్ మాదిరిగానే రూపొందించిన వీరు వివిధ రంగాల్లో అత్యున్నత శిక్షణ పొందడంతో పాటు అన్ని రకాల అడ్వాన్స్‌డ్ ఆయుధాల ప్రయోగంలో ఆరితేరారు. మిగిలిన ఆటగాళ్లకు, దీనికి తేడా ప్రతికూల వాతావరణం, పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటారు.నీరు, నేల, నింగి ఇలా ఏ వైపు నుంచి వచ్చే విపత్తులైనా ఎదుర్కొనే సత్తా వీరి సొంతం. అవసరమైనప్పుడు భారత ఆర్మీతో సమన్వయం చేసుకుంటూ సునిశిత ప్రదేశాలలో వారితో కలిసి సంయుక్త ఆపరేషన్లు చేపడతారు. భయమంటే ఏమిటో తెలియని ధీరులుగా వీరిని అభివర్ణిస్తారు.

# రెండు వారాల్లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలి




హైదరాబాద్: రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఏపీ ఎన్నికలకు సంబంధించి పీఓలు, ప్రధానఓలకు మినహా అన్ని రకాల శిక్షణలను రెండు వారాల్లో పూర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాస్టర్ ట్రైనర్లను తీసుకున్నారు. డీఎల్ఎంటీల కోసం తన సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో వచ్చిన అనుభవాన్ని తమ శక్తి మేరకు వినియోగించుకుని, పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని సూచించారు. డేటా ఎంట్రీ, స్ట్రాంగ్ రూమ్‌ల నుండి ఇవిఎంలు, వివిపాట్ల తరలింపు, పోలింగ్ తర్వాత మళ్లీ వాటిని సరైన స్థలంలో సురక్షితంగా ఉంచడం, ఎంసిసి రిపోర్టింగ్, వెబ్‌కాస్టింగ్ వంటి కొన్ని కీలకమైన అంశాల శిక్షణలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని. ఎన్నికల నిర్వహణకు సంబంధించి విజయంలో పాత్ర పోషిస్తున్నది క్షేత్ర స్థాయి, కింది స్థాయిలో సబార్డినేట్ సిబ్బందిని అన్ని రకాలుగా సన్నద్ధం చేయాలని సూచించారు.అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను ఇప్పటికే ముద్రించి పంపిణీ చేయడం జరిగింది, ఎన్నికలు ముగిసే వరకు అన్ని స్థాయిలలో ఎవరికైనా అవసరమైనప్పుడు తన వైపు నుండి సహాయ సహకారాలు, ఇతరత్రా మార్గదర్శకాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికలను సక్రమంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయడం. అడిషనల్ సిఇఓ, జైంట్ సిఇఓ కూడా మాస్టర్ ట్రైనర్లకు వారి మార్గదర్శకాలు, సలహాలు, సూచనలను అందించారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది ఓటర్లతో ఎన్నికల నిర్వహణ పెద్దగా శారీరకంగా, మానసికంగా సంసిద్ధంగా ఉండటం, నిర్వహణలో ఎవరి పాత్ర ప్రాముఖ్యత గురించి వారు తెలుసుకుని ఉండాలంటూ ముందుగా డిప్యూటీ సిఇఓలు అబ్దుల్, హరి సింగ్ శిక్షకులకు అవగాహన కల్పించారు.ఎన్నికల నిర్వహణ బృందం పాత్ర, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ నిర్వహణపై కృష్ణ కుమార్, హెచ్.ఎం. ఎంసిసి, ఎంసిఎంసి, పెయిడ్ న్యూస్, ఈ-రోల్ మొదలైన వాటిపైసాయి రామ్, ఆర్డీఓ విశదీకరించగా, వెంకట్ రెడ్డి ఆర్డీఓ- జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక, వల్నరబిలిటీ మ్యాపింగ్‌పై చాలా అంశాలను వివరించారు. ఖర్చుల పర్యవేక్షణపై ఎన్. వెంకట్ పలు విషయాలను బోధించారు. ఇవిఎం, వివిపాట్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, బ్యాలెట్, ఇటిపిబిలు మొదలైన అంశాల నిర్వహణను ఆర్డీఓ రాజేశ్వర్ వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై వినయ్ కుమార్ ఎన్.టి సమగ్ర అవగాహన కల్పించారు.

# హిందూ ఆలయాల్లో అన్యమతస్థులకు నిషేధం

చెన్నై, హిందూ ఆలయాల్లోకి ఇతర మతస్థుల ప్రవేశంపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇక మీదట తమిళనాడులోని అన్ని హిందూ దేవాలయాల్లోకి అన్య మతస్థులను కోడిమారం అంటే ధ్వజస్తంభం దాటి అనుమతించరాదని తెలిపింది. అనుమతి నిరాకరణకు సంబంధించిన బోర్డులను సైతం ఏర్పాటు చేయాలని మద్రాస్ హైకోర్టు మధురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ ఎస్ శ్రీమతి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా హిందువులకు కూడా తమ మతం, వృత్తిని అభ్యసించే ప్రాథమిక హక్కు ఉందని పేర్కొంది. అరుల్మిగు పళని దండాయుతపాణి స్వామి ఆలయంతో పాటు ఉప ఆలయాల్లోకి హిందువులను మాత్రమే అనుమతించేలా ప్రతివాదులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ డి సెంథిల్‌కుమార్ అనే వ్యక్తి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన మధురై బెంచ్.. అన్యమతస్థుల ప్రవేశాన్ని నిషేధిస్తూ అన్ని ఆలయాల ప్రవేశ ద్వారాల వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా తమిళనాడు ప్రభుత్వం తరఫున పర్యాటక, సాంస్కృతిక, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, పళని ఆలయ కార్యనిర్వాహక అధికారి, హిందూ మత, దర్మాదాయ శాఖని చేర్చింది. తమిళనాడులోని హిందూ ఆలయాలను హెచ్‌ఆర్‌సీఈ విభాగం పర్యవేక్షిస్తోంది.

# గులాబీ వ్యూహం...

హైదరాబాద్, : రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ నేతల వైఖరి హాట్ టాపిక్ అవుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఇంటికి సాగనంపి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అయితే కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు నెలలు గడవక ముందే రేవంత్ రెడ్డి సర్కార్ కూలిపోవడం ఖాయం అని త్వరలోనే కేసీఆర్ అవుతారంటూ గులాబీ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తుండటం చర్చనీయాశం అవుతున్నది. పార్టీలోని సీనియర్ నేతల నుంచి మొదలు కొంటే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరకు ముఖ్య నేతలు పదే పదే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సొంత పార్టీలోనే విమర్శలు వ్యక్తం అవుతున్నా వీటికి బ్రేకులు మాత్రం పడటం లేదు. దీంతో ఈ వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్ కు ఏదైనా వ్యూహం ఉందా లేక మరేదైనా భయంతోనే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారా అనే చర్చ జరుగుతోందిరాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మూడోసారి మాత్రం ఓటమి పాలైంది. దీంతో ఓ వైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు సమన్వయంతో ముందుకు వెళుతుంటే మరో వైపు కాంగ్రెస్ నేతల్లో సమన్వయం లేదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇక కేటీఆర్ స్థాయి లీడర్ సైతం త్వరలోనే సీఎం అవుతారని వ్యాఖ్యలు చేయడంతో ఇదేలా సాధ్యం అవుతుందనే చర్చ జరుగుతోంది. అయితే ఇక్కడే ఓ ఇంట్రెస్టింగ్ వ్యవహారం తెరమీదకు వస్తోంది. బీఆర్ఎస్ నేతల కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ తరహా విమర్శలు గుప్పిస్తుంటే ఇదే సమయంలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్తున్నారనే చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల సమయానికి బీఆర్ఎస్ లో ఏదైనా జరగవచ్చేనే చర్చ రాజకీయ వర్గాల్లో గుప్పుమంటోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి జంప్ కాకుండా ఈ తరహా వ్యాఖ్యలను అధిష్టానమే చేయిస్తోందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. త్వరలోనే కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని అందువల్ల పార్టీ మారాలనుకునేవారు ఆ నిర్ణయం మార్చుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సందేశాన్ని పరోక్షంగా ఇస్తోందా అనే చర్చ తెరపైకి వస్తోంది. అసెంబ్లీ ఫలితాలు వెలువడే సమయంలోనూ బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసిందని పలువురు గుర్తు చేస్తున్నారు. సర్వే సంస్థలన్ని ఎగ్జిట్ పోల్స్ లో కాంగ్రెస్ కు పట్టం కడితే బీఆర్ఎస్ మాత్రం తాము ఆ ఫలితాలను నమ్మడం లేదని తామే గెలుస్తామంటూ ప్రకటన చేసింది. ఈ క్రమంలో సర్వే సంస్థలనే తప్పుబట్టేలా పార్టీ ముఖ్యనేతలు మాట్లాడటం హాట్ టాపిక్ అయింది. ఈ క్రమంలో రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే పరిస్థితి ఏంటనే చర్చ తెరమీదకు వచ్చింది. ఇంతలో పలువురు బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్ శిబిరంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ఊహాగానాలు వ్యక్తం అయ్యాయి. దీంతో అందరూ ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న వేళ కేసీఆర్ మాత్రం ప్రగతి భవన్ కు పెయింటింగ్ వేయించడంతో గెలుపు పట్ల కేసీఆర్ ధీమాతో ఉన్నారని ఎలాగైనా చేసి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు కాబోతున్నదన్న వాదనను బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కల్పించాయి. అయితే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఆపేందుకే కేసీఆర్ ఈ తరహా వ్యూహం రచించారని, కానీ కాంగ్రెస్ కు ఫుల్ మెజార్టీ రావడంతో సైలెంట్ అయ్యారనే టాక్ ఉంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఝలక్ ఇవ్వబోతున్నారనే ప్రచారం నేపథ్యంలో తాజాగా గులాబీ బాస్ ఇదే స్ట్రాటజీని ఉపయోగిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# మరిన్ని ఎలైట్ బార్లు,దుకాణాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ఆబ్కారీ ఆదాయం ప్రతి ఏడాది పెరుగుతూ వస్తోంది. మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మరింత ఆదాయం పెంచుకునేలా ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు, దాదాపు 1,200 బార్లు, క్లబ్బులు ఉన్నాయి. వీటితో పాటు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 140 ఎలైట్ బార్లు ఉండగా మరో 100 నుంచి 200ల వరకు ఎలైట్ బార్లకు ఇస్తే ఎలా ఉంటుందన్న విషయంపై అధికారులు తర్జనభర్జన పడుతున్నట్లు తెలిసింది. 2014,-15లో మద్యం అమ్మకాలు, లైసెన్స్‌ల జారీ, ఇతర మార్గాలతో రూ.10,833 కోట్ల ఆదాయం రాగా, 2022, -23 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.34,857 కోట్ల ఆదాయం వచ్చింది. 2014, -15 ఆర్థిక సంవత్సరం నుంచి 2022, -23 ఆర్థిక సంవత్సరం వరకు చూస్తే ఎక్సైజ్ శాఖ ఆదాయం మూడు రెట్ల కంటే ఎక్కువ రాబడి నమోదు కావడం విశేషం. 2022, -23 ఆర్థిక సంవత్సరంలో 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలో రూ.35,145 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. 2023,-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.30,000 కోట్లకు పైగా విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం గత ఆర్థిక సంవత్సరం కంటే కనీసం రూ.2,000 కోట్లు అదనంగా రాబడి ఆబ్కారీ శాఖతోనే వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 140 ఎలైట్ బార్లు

ఈ కావాలనే ఇటీవల ఆబ్కారీ శాఖతో సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎలైట్ బార్లు, రెస్టారెంట్లను అదనంగా ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచాలని సూచించారు. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ దిశలో కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే సాధారణ మద్యంతో పాటు ఒకే ఒక్క ఎలైట్ మద్యం దుకాణం, దాదాపు 140 వరకు ఎలైట్ బార్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎలైట్ బార్లు, మద్యం దుకాణాలు ఏర్పాటుకు ఇప్పుడు రెగ్యులర్ లైసెన్స్ ఫీజు కంటే 25 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

# రాహుల్ యాత్రకు అడ్డంకులు.. పాతకక్షలేనా?

న్యూఢిల్లీ,కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గతేడాది భారత జోడో యాత్ర విజయవంతం కావడంతో ఈనెల 14వ తేదీన జోడోన్యాయయాత్రను ప్రారంభించారు. మణిపూర్ నుంచి ఈ యాత్రను ఆయన ప్రారంభించడం వ్యూహాత్మకమే కావచ్చు. మణిపూర్‌లో జరిగిన ఘటనలపై పార్లమెంటులో తనను మాట్లాడనివ్వలేదన్న కోపం ఆయనకు ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక్కసారైనా మణిపూర్‌ని సందర్శించలేదని ఆయన చాలా సందర్భాల్లో విమర్శించారు. ఇప్పటికీ విమర్శిస్తున్నారు. మణిపూర్‌లో ప్రారంభమైన ఆయన యాత్ర అసోంలో ప్రవేశించింది. రాహుల్ ఈసారి ఈశాన్య రాష్ట్రాలను ఎంచుకోవడానికి కారణం ఉంది. తమ హయాంలో ఈశాన్య రాష్ట్రాలను బాగా అభివృద్ధి చేస్తున్నట్టు ప్రధాని మోడీ తరచూ ప్రకటించడం ఇందు కు కారణం కావచ్చు. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నాయి. సరిహద్దు ల్లో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు పొరుగు దేశమైన మయన్మార్ పౌరులే కాకుండా సైనికులు కూడా చొచ్చుకుని వస్తున్నారు. దీంతో శాంతి భద్రతల పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందు కే రాహుల్ జోడో న్యాయ యాత్రను ప్రారంభించారు. అయితే, అసోం ప్రభుత్వం ఆయన యాత్రను రాజకీ యంగా చూస్తోంది. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ యాత్ర చేస్తున్నారంటూ అసోం ముఖ్యమంత్రి హేమం త్ బిశ్వ శర్మ ఆరోపించారు. రాహుల్ యాత్రకు ఎక్కడి కక్కడ అడ్డంకులు కల్పిస్తున్నారు. అసోంలో ప్రజాస్వా మ్యం మచ్చుకైనా లేదనీ, ప్రతిపక్షాల వాక్ స్వాతంత్ర్యా న్నీ, కదలికలను రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం హరి స్తోందని రాహుల్ ఆరోపిస్తున్నారు. అయితే, రాహుల్‌కి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వ లేక బీజేపీ ప్రభుత్వం ఆయన యాత్రకు ఆటంకాలను కల్పిస్తోందంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. సోమవారం నాడు అక్కడ అయోధ్యలో బాలరాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరిగిన సందర్భంలోనే రాహుల్ అసోంలో వైష్ణ వ పుణ్య క్షేత్రమైన బతద్రవ ఆలయ సందర్శనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అయోధ్యలో రామజన్మ భూమి ఆలయం ప్రారంభోత్సవం జరుగుతు న్న దృష్ట్యా మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే ప్రమాదం ఉందని పోలీసులు కారణం చెప్పారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అసోంలో రాహుల్ ఆలయ సందర్శనం చేసినంత మాత్రాన అయోధ్యలో గొడవలు జరుగుతాయా? అంటూ ప్రశ్నిం చారు. దీనిపై కాంగ్రెస్, బీజేపీ వర్గాల మధ్య తోపులాట జరిగింది. కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకుడు దేవవ్రత సైకియాపై బీజేపీ నాయకులు చేయి చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియా



కు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు రాహుల్‌ని గౌహతిలో ప్రవేశించనివ్వకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ బ్యారికేడ్‌లను ధ్వంసం చేశారు. దానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, తాము బ్యారికేడ్‌లను బ్రేక్ చేశాము కానీ, చట్టాన్ని బ్రేక్ చేయలేదని రాహుల్ అన్నారు. తానేమి నేరం చేశానని రాహుల్‌ప్రశ్నించారు. దీనికి పాత కక్షలే కారణం. అసోం ప్రస్తుత ముఖ్యమంత్రి బిశ్వశర్మ గతంలోకాంగ్రెస్‌లో ఉండేవారు. రాహుల్‌కీ, ఆయనకూ సరిపడకపోవడం వల్లనే ఆయన రాహుల్‌పై ఆంక్షలు విధించారన్నది కాంగ్రెస్ నాయకుల కథనం. అది నిజం కావచ్చు. అయితే, 15వ శతాబ్దినాటి బతద్రవ సత్ర ఆలయాన్ని రాహుల్ సందర్శించబోతున్నారన్న సంగతి తెలియగానే విద్రోహ శక్తులు విధ్వంసానికి ప్రయ త్నాలు చేస్తున్నట్టు ప్రభుత్వానికి సమాచారం అందడం వల్లనే రాహుల్‌ని అడ్డుకుంటున్నామని అధికారులు వివరణ ఇచ్చారు. ఏమైనా రాహుల్ అసోం పర్యటన ఉద్రిక్తతలకు దారి తీసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రా ల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాహుల్ యాత్ర అడ్డగింతను నిరసిస్తూ రోడ్లపై బైఠాయింపు జరిపారు. మరో వంక బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రామమందిరం ప్రారంభోత్సవానికి హర్షం వ్యక్తం చేస్తూ శోభా యాత్రలను నిర్వహించారు. సోమవారం నాడు దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. రాహుల్ ఇప్పుడు ఈ యాత్రను కొత్తగా తలపెట్టలేదు. గత నెల లోనే ఈ యాత్ర రోడ్ మ్యాప్‌ని ఏఐసిసి విడుదల చేసింది. రానున్న లోక్‌సభ ఎన్నికలలో ప్రజలను ఆకర్షించేం దుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ప్రయత్నిస్తున్నాయన్నది యధార్థం. మంగళవారం కూడా గౌహతిలోకి రాహుల్‌ని రానివ్వకపోవడంతో ఆయన నగర శివార్లలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. రాహుల్ పర్యటన తో గౌహతి, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# 2,00,000 సర్కారీ కొలువులు...



హైదరాబాద్: నిరుద్యోగుల ఆకాంక్షలను నిజం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వారి కళ్లల్లో వెలుగు చూడటమే తమ లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవత్సరంలోపు ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చే స్తామని స్పష్టం చేశారు. 15వేల పోలీసు ఉద్యోగాలను భర్తీచేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఎల్‌బి నర్సింగలో ఎంపికైన స్టాఫ్‌లకు కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మ ల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సు, సిఎస్ శాంతికుమారిరేఖ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుతుందని స్పష్టం చేశారు. కోర్టు అడ్డంకులను తొలగించి 7,094 మందికి సర్కారీ నౌకలు కల్పించామని వివరించారు. విద్యార్థుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణలో పదేళ్లుగా గత ప్రభుత్వం యువత ఆకాంక్షలు నెరవేర్చలేదు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టి వేధించిందని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేవలం సిఎం పరివారం గురించి మాత్ర మే ఆలోచిస్తోందని ఆక్షేపించారు. ఆరోగ్య తెలంగాణను నిర్మించడంలో నర్సులదే పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి కారణమే నిరుద్యోగ సమస్య అని గుర్తుచేశారు. ఎంతో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని, పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూడాలంటే లక్షతోనే వారికి ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. కెసిఆర్ తన కుమార్తె కవితను ప్రజలు ఓడిస్తే వెంటనే ఆమెకు ఎంఎల్‌సి పదవి ఇచ్చి ఉపాధి కల్పించారని. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కెసిఆర్ ఏనాడూ ఆలోచించలేదని. టిఎస్‌పిఎస్‌సిని ఇప్పటికే ప్రక్షాళన చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించారు. ఏడాది లోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ పునరుద్ఘాటించారు.

మీ అల్లుడిని పిలిచి గద్దిపెట్టండి

'పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యుగులకు ఒరిగిందేం లేదు. తమ కుటుంబసభ్యులకు పదవుల గురించి తప్ప వాళ్లు రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయలేదు. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వచ్చాయి. మేం ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంటే మా ప్రభుత్వంపై హరీశ్ శాపనార్థాలు పెడుతున్నారు. 'హరీశ్‌రావు గారు.. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. అవాకులు చెవాకులు పలకడం కాదు... ఒక్కసారి ఇక్కడున్న పేదోళ్ల బిడ్డల కళ్లలో ఆనందం చూడండి. కెసిఆర్ గారు.. మీరైనా పిలిచి మీ అల్లుడికి గద్దె పెట్టండి. మా ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించింది' అని.

త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతాం..

ఈ వేదిక నుంచి మీకు మాట ఇస్తున్నా. 'నిరుద్యోగులకు ఇచ్చి న మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఏడాదిలోగా 2లక్షల ప్రభు త్వఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం. మీ కళ్ళల్లో ఆనందం చూసి.. ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లు కుళ్లుకున్నా.. కడుపులో దుఃఖం పొం గుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదు" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రుద్యోగ యువత కోరుకున్నట్లే ఉద్యోగాలు కల్పించే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం తీసుకుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందన్న భట్టి, ఆర్థిక బాగా లేకున్నా కొత్త నియామకాలు చేపట్టామని ప్రకటించారు. వైద్యారోగ్యశాఖలో మరో 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఉద్యోగాల భర్తీలో రోస్టర్ ప్రక్రియ పక్కాగా అమలుచేయడం వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో సిం హ భాగం దక్కాయని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. పారదర్శకంగా భర్తీ ప్రక్రియ చేపట్టామన్నా రు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వ చొరవను కొనియాడారు.

# బిఆర్ఎస్ హయాంలోనే రాడార్ సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేశ రక్షణలో భాగంగా వికారాబాద్ రాడార్ సెంటర్ నిర్మాణం జరిగిందని తెలంగాణ మంత్రి కొండా సురేఖ స్పష్టంచేశారు. దేశంలో రెండో కేంద్రంగా వికారాబాద్ ఉందన్నారు. రాడార్ సెంటర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు నష్టం జరిగే ప్రాజెక్టు కాదు కాబట్టే పరిశీలన చేసి తుది జీవో విడుదల చేశామని కొండా సురేఖ తేల్చిచెప్పారు. జంతువులు, మనుషుల ప్రాణాలకు ముప్పు లేదని స్పష్టంచేశారు. ఇలాంటి కేంద్రాలు తమిళ నాడులో ఉన్నాయని, ఎలాంటి ప్రమాదం జరగలేదని స్పష్టంచేశారు. వికారాబాద్‌లో రాడార్ సెంటర్ నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు. రాడార్ సెంటర్ కోసం 2010లో ఒప్పందాలు జరిగాయని కొండా సురేఖ వివరించారు. 2014లో భూముల బదలాయింపు, స్టేజ్ వన్ ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. 2017లో ధరల పెంపు, స్థలం మార్పు జరిగాయని వివరించారు. ఆ సమయంలోనే రూ.102 కోట్ల నిధులు విడుదల చేశారని వివరించారు. 2017 నవంబర్ 14న స్టేజ్-2 ఒప్పందాలు జరిగిందని, ఆ ఏడాదిలో జీవోను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. రాడార్ ప్రాజెక్టు వల్ల ప్రకృతికి నష్టం జరగదని, గ్రామాలు ఖాళీ చేయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన పాఠశాలలు, కొత్త ప్రాజెక్టులు వస్తాయని వివరించారు. పరిరక్షణ కమిటీ, గ్రామాల నుంచి ప్రజలను తమిళనాడు పర్యటనకు తీసుకెళ్తామని స్పష్టంచేశారు. రెండు, మూడు నెలల్లో రాడార్ సెంటర్‌కు శంకుస్థాపన జరుగుతుందని వివరించారు. నాలుగు ఏళ్లలో నిర్మాణం పూర్తి అవుతుందని వెల్లడించారు.

# రక్షణ,అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

న్యూఢిల్లీ,ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్-1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకు న్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్షంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. దేశంలో కొత్త క్రిమినల్ చట్టాన్ని తీసుకొచ్చామని, ఏక భారత్ శ్రేష్ట్ భారత్ నినాదంతో ముందుకెళుతున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటి అని, ఆత్మనిర్భర భారత్, మేకిన్ ఇండియా మన బలాలు అని, రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతా తాగునీటి వసతి కల్పిస్తున్నామని, ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయని వివరించారు. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించామని ముర్ము గుర్తుచేశారు. ఏడు లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశామన్నారు. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు చేపట్టామని స్పష్టం చేశారు.

# జిల్లాల ఏర్పాటుపై కమిషన్...

హైదరాబాద్, కొత్త జిల్లాల ఏర్పాటు అసంబద్ధంగా జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అంగీకరించాక..దీనిపై కమిషన్ వేసి అధ్యయనం చేస్తామని ప్రకటించారు. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో ఉన్న లోటుపాట్లను తొలగిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో జిల్లాల కుదింపు జరగవచ్చున్న సంకేతాలు వచ్చాయి. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలు చేశారు. ఇందులో అధ్యయనం తరవాత శాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటుకు మార్గం సుగమం కావచ్చు. గత బిఆర్ఎస్ హయాంలో కొత్త జిల్లాలను ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటు చేశారు. కొత్తగా కమిషన్ ఏర్పాటు చేసి, అసెంబ్లీలో చర్చించాక కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని సిఎం రేవంత్ ప్రకటించారు. దీంతో శాస్త్రీయంగా ఏర్పాటుకు అవకాశం రానుంది. ఈ క్రమంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పేరుతో జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో హుజురాబాద్ కేంద్రం గా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అయినా ఫలించలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రంగా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటు ప్రజాసంఘాలు డిమాండ్ చెస్తున్నాయి. మాజీ ప్రధాని పీవీ భీమదేవరపల్లి మండలం వంగరలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసం ఇక్కడి నుండే మొదలు అయ్యింది. అయన జ్ఞాపకాల గుర్తుగా హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలారోజుల నుండి ఉంది. గత బీఅర్ఎస్ ప్రభుత్వం పది జిల్లాల నుండి ముప్పై మూడు జిల్లాలకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అ సమయంలోనే పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ పెరిగింది. ఈక్రమంలోనే పీవీ జిల్లా సాధన సమితిని కూడా జేఏసి నేతలు ఏర్పాటు చేశారు. అప్పట్లో హుజురాబాద్ కేంద్రంగా నెల రోజులపాటు అందోళన కార్యక్రమాలు జరిగాయి. అప్పటి రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ జోక్యం చేసుకుని అందోళన విరమింపజేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. అయితే హుజురాబాద్ జిల్లా కేంద్రం కాకుండా డివిజన్ కేంద్రంగా మారింది. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో జిల్లాల పునర్విభజనపై చర్చ జరుగుతోంది ఈ క్రమంలో మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది. నిజానికి ప్రొఫెసర్ జయశంకర్, కుమ్రం భీమ్, యాదాద్రి, వేములవాడ రాజన్న, జోగులాంబల పేరు మీద జిల్లాలు ఏర్పాడ్డాయి. పివి పేరు మాతరం విస్మరించారు. దీంతో హుజురాబాద్ కేంద్రంగా పదిహేను మండలాలని కలుపుతూ పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటుగా ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన తరువాత మొదటిసారిగా హుజురాబాద్‌లో పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం హాజరు అయ్యారు. అయన సైతం పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని సూచించారు. పీవీ జిల్లాపై ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీవీ చేపట్టిన అర్థిక సంస్కరణలు భూ సంస్కరణలు చేపట్టారని ప్రస్తావించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలని మార్చడం, లేదంటే కుదించడంపై చర్చ సాగుతుంది. పరిపాలన సౌలభ్యంగా ఉండే జిల్లాలని ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రభుత్వం తెలిపింది. పీవీ జిల్లా ఏర్పాటుకు ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇవ్వడంతో ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పీవీ సేవలు గుర్తుండే విధంగా అయన పేరుతో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేస్తున్నారు. అరేళ్ళుగా ఉద్యమాలు చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పీవీ జిల్లా కోసం ఎనిమిది ఏళ్ళుగా పోరాటం సాగుతుందని ఎమ్మెల్సీ కోదండరాం అంటున్నారు. అయన పేరు పైనా జిల్లా ఏర్పటుపై సర్వరమే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాల పరిశీలనపై కమిటీ వేసి చర్చించే అవకాశం ఉంది. విధివిధానాలు ఖరారు చేస్తారు. ఆ మేరకు జిల్లాల ఏర్పాటుతో పాటు, రూపురేఖలు మారనున్నాయి. అప్పుడు పివి జిల్లా ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

# నగర సిపి సంచలన నిర్ణయం

హైదరాబాద్,హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు

# జార్ఖండ్ కు కొత్త సిఎం...



రాంచీ: జార్ఖండ్ బుధవారం గంటల వ్యవధిలో కీలక పరిణామాలు జరిగాయి. మనీలాండరింగ్ కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి త్రి, జార?ండ్ ముక్తిమోర్చా (జెఎంఎం) కార్యనిర్వాహక అధ్యక్షులు హేమంత్ సోరెన్‌ను విచారించడం, తరువాత భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆ యనను కస్టడీలోకి తీసుకోవడంతో సిఎం పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌కు లేఖను పంపించారు. వెంటనే కొత్త సిఎంగా జెఎంఎం సీనియర్ నేత, రాష్ట్ర రవాణా మంత్రిఅయి న ఛాంపి సోరెన్‌ను శాసనసభాపక్ష నేతగా ఎంపిక చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ ఠాకూర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన కొత్త సిఎంగా బాధ్యతలు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిఎం పదవికి రాజీనామా చే సిన కొద్ది నిమిషాలకే అరైఇన్‌ను మనీలాండరింగ్ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ సాయం త్రం (ఇడి) కస్టడీలోకి తీసుకుంది. మరింత విచారణకు సమయం తీసుకుంది. ముందు అదుపులోకి తీసుకున్న తరువాత హేమంత్‌ను అరెస్టు చేయాలని ప్రకటించి ఇడి కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఓ భూమి కుంభకోణానికి సంబంధించి పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయనే ఆరోపణపై ఇడి సోరెన్‌పై కేసు పెట్టింది. ఇడి సమన్లను పట్టించుకోకుండా సోరెన్ కొద్దిరోజులుగా విచారణకు రాకుండా ఉంటూ వచ్చారు. చివరికి బుధవారం విచారణకు అంగీకరించారు. ఈ దశలో ఆయన వాంగ్మూలం తీసుకున్నారు. 600 కోట్ల రూపాయల లావాదేవీలపై కేసు సాగుతున్న దశలో సోరెన్ పార్టీ ఎమ్మెల్యేలతో కూటమి సభ్యులతో ఒక్కరోజు క్రితం చర్చలు జరిగాయి. తన వారసుడి గురించి నిర్ణయం తీసుకున్న తరువాత ఇప్పుడు ఈడి విచారణకు హాజరైనట్లు వెల్లడైంది. ముందుగా సిఎంగా సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను నియమిస్తారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది నవంబర్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు, రెండు నెలల్లో లోకసభ ఎన్నికల క్రమం లో ఇప్పుడు సీనియర్ మంత్రిని ఈ పదవిలోకి తీసుకువచ్చినట్లు వెల్లడైంది.

సోరెన్‌పై బిజెపి రాజకీయ కుట్ర : మంత్రి ఠాకూర్

జార్ఖండ్ లో సోరెన్ ప్రతిష్ట దెబ్బతీసేందుకు బిజెపి సాగిస్తోన్న పెద్ద కుట్ర ఇడి విచారణ అని జెఎంఎం నేతలు ఎదురుదాడికి దిగారు. తాత్కాలికంగా బిజెపి గెలుస్తుందేమో కానీ , తమ మెజార్టీ ప్రభుత్వం కొనసాగుతుందని, దీనిని ఏ మోడీ ఏమి చేయలేరని రాష్ట్ర మంత్రి మిథిలేష్ ఠాకూర్ అన్నారు. జరుగుతున్న వాటిని ప్రజలు చూస్తున్నారు. జరిగేదేమిటనేది వారు జరిగేలా చేస్తారని.

# బతుకమ్మ చీరలపై సందిగ్ధం..

హైదరాబాద్,రాష్ట్రంలో చేనేత, వస్త్ర తయారీ రంగంలో సందిగ్ధం ఏర్పడింది. జనవరి గడిచిన బతుకమ్మ చీరలు, యూనిఫామ్స్‌కు ప్రభుత్వం ఇంతవరకు ఆర్డర్లు ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. చీరల తయారీకి వెంటనే ఆర్డర్ అందించాల్సిన అధికారులకు చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మౌనిక తెలిపిన అధికారికంగా ఆర్డర్ జారీ కాకపోవటం. ఈ నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటుకు ముందు నేతన్నలు, వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులు మళ్లీ పునరావృతం అవుతున్నాయా? అన్న ఆందోళన మొదలైంది.

గతంలో ఏటా 550 కోట్ల ఆర్డర్లు

చేనేత కార్మికుల ఆకలి చాలను అరికట్టే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడపడుచులకు చేనేత చీరల పంపిణీకి శ్రీకారం చుట్టింది. 2017 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా దాదాపు కోటి చీరలు మహిళలకు పంపిణీ చేస్తున్నారు. ఫలితంగా ఈ వృత్తిలో కొనసాగుతున్న వారికి జీవనభృతి లభించేది. ఈ చీరల కోసం ప్రభుత్వం ఏటా రూ.350 కోట్ల వరకు చేనేత సంఘాలకు చెల్లించేది. అంతేకాదు, గురుకులాలు, ఇతర ప్రభుత్వ వసతి గృహాలు, స్కూళ్లలో చదువుకునే పిల్లలు, పోలీస్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల యూనిఫామ్స్ కూడా రాష్ట్రంలోని పాలిస్టర్ తయారీదారుల నుంచి కొనుగోలు చేసేవారు. దీనికోసం మరో రూ.200 కోట్లకుపైగా ఖర్చుచేసేది. చీరలు, యూనిఫామ్స్ తయారీ కోసం చేనేత, పవర్‌లూమ్, పాలిస్టర్ వర్కర్లకు ప్రభుత్వం నుంచి ఏటా మొత్తంగా రూ.550 కోట్ల వరకు ఆర్డర్లు వచ్చేవి. ఏటా డిసెంబర్, జనవరిలోనే ఆర్డర్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. ఇంకా ఇవ్వలేదు.

నిలిచిన యూనిఫామ్స్ తయారీ



ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చేనేత, పవర్‌లూమ్ కార్మికులు ప్రభుత్వం నుంచి అందాల్సిన వస్త్రాల ఆర్డర్లు అందక వస్త్రాల తయారీని జనవరి 15న నిలిపివేశారు. ప్రస్తుతం తమవద్ద దాదాపు రూ.70 కోట్ల విలువైన పాలిస్టర్ వస్త్రాల నిల్వలు ఉన్నాయి, చేసేదిలేక హైదరాబాద్ పత్తర్‌గట్టి మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయిస్తున్నామని పాలిస్టర్ క్లాత్స్ అసోసియేషన్ ప్రతినిధులు వాపోయారు. చీరలు, యూనిఫామ్స్ తయారీ కోసం ఎటువంటి నిర్ణయం వెలువడటం వలన చేనే త, వస్త్ర తయారీదారులు తీవ్ర ఆందోళనలో ఉ న్నారని, పాలిస్టర్ క్లాత్స్ అసోసియేషన్, పవర్‌లూమ్ వర్కర్స్ ఇప్పటికే వస్త్రాల తయారీని నిలిపివేశారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్డర్ ఇస్తే నేత పనులు, వస్త్రాల తయారీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. చీరల ఆర్డర్‌పై అధికారుల వివరణ కోరగా.. ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్పష్టం చేశారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

అమరావతి,వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా తాడేపల్లికి ఎమ్మెల్యేలను పిలువించుకొని మాట్లాడుతున్నారు. టికెట్ ఇవ్వని నేతలకు సర్దిచెబుతున్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ ఎందుకు ఇవ్వడంలేదో వివరిస్తున్నారు. పార్టీ కోసం పని చేయాలని, భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని జగన్ హామీ ఇస్తున్నారు. పార్టీ నేతలతో పాటు ఇంటెలిజెన్స్ నుంచి రహస్య రిపోర్టులు తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్వే రిపోర్టుల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. హుకుంపేట జడ్పీటీసీ రాగం మత్స్యలింగంను అరకు అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖరారు చేశారు. అరకు సిటింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ స్థానంలో అరకు ఎంపీ మాధవిని సమన్వయకర్తగా నియమించారు. దీనిపై స్థానిక నేతలు, కార్యకర్తలు... ఆమె ఎక్కడకు వెళ్లినా నిరసనలకు దిగుతున్నారు. మాధవికి వ్యతిరేకంగా, ఫాల్గుణకు అనుకూలంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. వైసీపీ శ్రేణుల నిరసనలతో అలర్టయిన హైకమాండ్.... తాజాగా గొడ్డేటి మాధవిని తప్పించింది. అసెంబ్లీ అభ్యర్థిగా రాగం మత్సలింగంను ప్రకటించింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, గొడ్డేటి మాధవి పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. మత్స్యలింగాన్ని ప్రకటించడంపై సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆందోళనకు దిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాధవికి సీటు కేటాయించిన సమయంలో నియోజకవర్గం మొత్తం పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు మండలాల్లో మాధవికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. స్థానికేతరాలైన మాధవి వద్దు.. స్థానికులే ముద్దు అని నినాదాలు చేస్తూ అరకులోయలో అంబేడ్కర్ విగ్రహం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పార్టీ స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడ,



పెదబయలులో ఆందోళనలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరకు అసెంబ్లీ టికెట్‌పై పునరాలోచించి స్థానికుల్లో ఎవరికైనా టికెట్ కేటాయించాలని కోరారు. పెదబయలు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైసీపీ మండల నాయకులు నిరసన చేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎంపీ మాధవిని నియమించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మాధవి ఏనాడూ స్థానిక నేతలను కలవలేదని, కనీసం అరకులో అభివృద్ధి చేయలేదన్నారు. అధిష్ఠానం పునరాలోచించి స్థానికులకు టికెట్ కేటాయిస్తే అందరం సమష్టిగా గెలిపించుకుంటామన్నారు. స్థానికులకు టికెట్ కేటాయించకపోతే నియోజకవర్గంలోని వైసీపీ నాయకులంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హైకమాండ్ ను హెచ్చరించారు. స్థానికుల్లో ఏ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చినా తామంతా పని చేస్తామని స్పష్టం చేశారు. అనుకున్నట్లే స్థానికుడైనా జడ్పీటీసీ మత్స్యలింగంకు వైసీపీ టికెట్ కేటాయించింది.

# హైదరాబాద్‌లో జటిలంగా మారిన ట్రాఫిక్ సమస్య



హైదరాబాద్: నిత్యం ట్రాఫిక్ జామ్‌తో (ట్రాఫిక్) హైదరాబాద్ నగరవాసులు అవస్థలు పడుతున్నారు. గంటల కొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోత వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. విజిబుల్ పోలీసింగ్ లేకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ, అధికార ట్రాఫిక్ సమస్యపై మల్లగుల్లాలు పడాల్సి వస్తోంది. గత నెల రోజుల వ్యవధిలోనే సీఎం రేవంత్‌రెడ్డి రెండు సార్లు నగర ట్రాఫిక్ సమస్యపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చింది. కానీ సమస్య మాత్రం కొంతమేర కూడా పరిష్కారం కాలేదు.

ప్రధాన కారణాలు..

నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం కావడంతో పాటు పరిష్కారం కాకపోవడానికి పలు ప్రధాన కారణాలున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా విజిబుల్ పోలీసింగ్ అనేది చాలా తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పీక్ అవర్స్‌లో కొన్ని చోట్ల కనిపించినా... ఆ తర్వాత లేకపోవడంతో సాధారణ సమయాల్లోనూ ట్రాఫిక్‌లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నగరంలో ప్రధానంగా కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ తీవ్రమై దాని ప్రభావం చుట్టూ మేర కనిపిస్తోంది. సంబంధిత పోలీసు అధికారుల ఫోకస్ కారణంగా లేదనే విమర్శలు ఉన్నాయి. మొదట స్వల్పకాలిక పరిష్కారాలపై దృష్టిసారించి ఆతర్వాత దీర్ఘకాలిక చర్యలకు ఉపక్రమిస్తే వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందని సూచిస్తున్నారు.

ట్రాఫిక్ జామ్లు..

నగరంలో ట్రాఫిక్ సమస్య వాహనదారులను వెంటాడుతున్నది. నగరవ్యాప్తంగా అనేక రవాణాదారులు జామ్‌లతో వాహనదారులు విసిగిపోతున్నారు. సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగంలో మల్లగుల్లాలు పడుతున్నా... క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు అమలు కావడం లేదు. సమస్య తీవ్రత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో కొన్నిరోజుల కింద సీఎం రేవంత్ ట్రాఫిక్ సమస్యపై ఆరా తీశారు. అసలు ట్రాఫిక్ జామ్లు ఎందుకు అవుతున్నాయి? పరిష్కారాన్ని చూడండి.. అని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా ఇటీవల బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో చర్చించారు. తదనంతరం పలు రకాల చర్యలు అమలులో కనిపిస్తాయి. సైబరాబాద్ పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై నిషేధం పొడిగించారు. ఉదయం ఏడున్నర నుంచి పదిన్నర వరకు ఉన్న సమయాన్ని పదకొండున్నర వరకు... సాయంత్రం నాలుగు నుంచి రాత్రి పది వరకు ఉంటే.. పదిన్నర వరకు పొడిగించారు. దీనితో పాటు ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించడం వల్ల సమస్య కొంతమేరకు తీరుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టారు. అయినా సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదు.

# పార్టీ కోసమే నా జీవితం..



హైదరాబాద్:'ఎన్నేండ్లు బతికినా ఎందుకోసం బతకాలి. అలా అని ఏదీ తక్కువ చేసి చూడొద్దు. చస్తే చస్తాం జెండా కప్పుతారని అనుకోవడం పిచ్చితనం. పుస్తకాలు చదువుతూ ఆరోగ్యంగా ఎక్కువ కాలం బతకడం వల్ల ఉపయోగమేంటీ?. పార్టీ కోసం ఉపయోగం లేకుండా ఎన్నేండ్లు బతికితే ఏం లాభం. అందుకే ఆరోగ్యాన్ని, పార్టీ పనిని రెండింటినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలి. పార్టీ కోసం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం కోసం పార్టీ పనిని వదిలేది లేదు'అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కిడ్నీ, గుండె, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న ఆయన గతనెల 16న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందిన విషయం తెలిసిందే. గతనెల 29న ఆయన డిశ్చార్జి అయ్యారు. రెండురోజులపాటు ఇంట్లోనే విశ్రాంతి తీసుకున్నారు. డిశ్చార్జి అయ్యాక తొలిసారి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌కు ఆయన బుధవారం వచ్చారు. ఆ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ ప్రస్తుతం తాను ఆరోగ్యంగా ఉన్నానని చెప్పారు. వారం, పది రోజులపాటు విశ్రాంతి అవసరమనీ, ఖమ్మం వెళ్లొద్దనీ, ప్రయాణం చేయొద్దని డాక్టర్లు సూచించారని అన్నారు. భౌతికంగా ఎక్కువ ఒత్తిడికి గురికావొద్దన్నారు. ఐదు నిమిషాలు నడవాలన్నారని చెప్పారు. శ్వాస సమస్య ఎక్కువైతే నడక ఆపాలన్నారని వివరించారు. అయితే తనకు గుండె వద్ద పేస్‌మేకర్‌ను అమర్చారని అన్నారు. టీవీలకు స్టెబిలైజర్‌లాగా అది పనిచేస్తుందన్నారు. గుండె ఎక్కువ సార్లు కొట్టుకుంటే తగ్గిస్తుందనీ, తక్కువసార్లు కొట్టుకుంటే పెంచుతుందని చెప్పారు. ఒకవేళ గుండెపోటు వస్తే సీపీఆర్ అదే చేస్తుందని అన్నారు. ఆ పరికరంలో ఇన్ని సౌకర్యాలున్నాయని వివరించారు. తాను ఆస్ప త్రిలో ఉన్నప్పుడు ఎవరినీ కలిసే అవకాశం లేదన్నారు. తన ఆరోగ్యం రీత్యా అక్కడి సిబ్బంది, డాక్టర్లు కఠినంగా వ్యవహరించారని చెప్పారు. అయితే తాను 2004లో ఎమ్మెల్యేగా గెలిచినపుడు గుండె సమస్య వచ్చిందన్నారు. అప్పుడే స్టంట్ వేశారని గుర్తు చేశారు. 20 ఏండ్ల వరకు ఎలాంటి సమస్య రాలేదని అన్నారు. ఇప్పుడూ గుండె వల్ల సమస్య లేదనీ, ఊపిరితిత్తుల్లో నీరు నిల్వ ఉండడమే సమస్యకు కారణమని చెప్పారు. శ్వాస సంబంధ సమస్య వచ్చిందన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో చాలా కార్యక్రమాలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. నీరు నిల్వ ఉండడం వల్ల గుండె ఎక్కువసార్లు కొట్టుకున్నదని అన్నారు. సాధారణంగా 70 లేదా 80 సార్లు గుండె కొట్టుకోవాలి కానీ తనకు 160 సార్లు కొట్టుకున్నదని వివరించారు. వేగంగా నడిచినపుడు గుండె ఎక్కువ సార్లు కొట్టుకోవడం సహజమని చెప్పారు. అయితే తాను నడవకుండా ప్రశాంతంగా ఉన్నపుడు కూడా 160 సార్లు కొట్టుకుందని అన్నారు. సంక్రాంతి పండగ రోజు కొంత ఇబ్బందిగా అనిపించిందనీ, వెంటనే తమ పాప డాక్టర్ కావడం వల్ల ప్రథమ చిక్సిత చేసిందనీ, అది కొంత ఉపయోగపడిందని చెప్పారు. వెంటనే ఖమ్మంకు తరలించారనీ, అక్కడి నుంచి అదేరోజు రాత్రి హైదరాబాద్‌కు తీసుకొచ్చారని వివరించారు. శ్వాస సంబంధిత సమస్య ఉండడం వల్ల వెంటనే వెంటిలేటర్ అమర్చారని అన్నారు. గతనెల 26న పేస్‌మేకర్‌ను అమర్చారనీ, గుండెను సాధారణ స్థితికి తీసుకొచ్చారని చెప్పారు. ప్రమాదకర స్థితిలోకి వెళ్లి ఇంత త్వరగా కోలుకోవడం అరుదుగా చూస్తామంటూ డాక్టర్లు అభిప్రాయపడ్డారని వివరించారు. ఆయనది ఉక్కు శరీరమంటూ ముఖ్యమంత్రితో అన్నారని గుర్తు చేశారు.

ఇప్పుడే పరామర్శించడానికి వెళ్లొద్దు : టి జ్యోతి

తమ్మినేని అనారోగ్యం గురించి తెలిసిన వెంటనే ఎంతో ఆందోళనకు గురయ్యామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి చెప్పారు. ఆయన హెల్త్ బులెటిన్ విడుదలయ్యాక, ఆరోగ్యం నిలకడగా ఉందంటూ చెప్పిన తర్వాత కొంత ఉపశమనం కలిగిందని అన్నారు. ఇంత త్వరగా కోలుకుని పార్టీ రాష్ట్ర కార్యా లయానికి రావడం ఎంతో సంతోషకరమని చెప్పారు. అయితే జిల్లాల నుంచి చాలా మంది ఫోన్లు చేస్తు న్నారనీ, డిశ్చార్జి అయ్యారు కాబట్టి వెళ్లి పరామర్శించొచ్చా?అని అడుగుతున్నారని అన్నారు. పది రోజుల వరకు ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇప్పుడే ఎవరూ ఇంటికెళ్లి పరామర్శిం చొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, టి సాగర్, ఎండీ అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాంనాయక్, బండారు రవికుమార్, టి స్కైలాబ్‌బాబు, జె బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జి జగదీశ్, బి ప్రసాద్ పాల్గొన్నారు.

# కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై కాంగ్రెస్ సర్కార్ వెనకడుగు

హైదరాబాద్, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన 15 ఔట్‌లెట్లను కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించేందుకు ముందుగా అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు వెనకడుగు వేసింది. ఇంటా, బయటా తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో తెలంగాణ డిమాండ్లను పరిష్కరించే వరకూ ఆ ప్రాజెక్టులను అప్పగించేది లేదని కేంద్రానికి స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం శ్రీశైలం డ్యామ్ ఏపీ పరిధిలో, సాగర్ డ్యామ్ తెలంగాణ పరిధిలో ఉండాలి. కానీ, నవంబర్ 29న ఏపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా సాగర్ డ్యామ్‌ను అక్రమంగా అక్రమించడంతో కేంద్రజల్‌శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ జనవరి 17న తెలంగాణ, ఏపీ అధికారులతో న్యూఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరిగింది. శ్రీశైలం, సాగర్ డ్యామ్‌లతోపాటు వాటికి సంబంధించి 15 ఔట్‌లెట్లు, ఉద్యోగుల బోర్డుకు అప్పగించాలని. అందుకు ఏపీతోపాటు, తెలంగాణ సర్కారు కూడా అంగీకరించింది. దీంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాష్ట్ర ఇంజినీర్లు, సాగునీటి రంగం నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 10 రోజులపాటు తర్జన భర్జన పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు వెనకడుగు వేసింది. ప్రాజెక్టులను అప్పగించబోమంటూ కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాసింది.

తెలంగాణ వాదనలను తప్పుగా రికార్డ్ చేశారు..

ప్రాజెక్టుల అప్పగింతకు ముందుగా తెలంగాణ అంగీకరించినట్లు జనవరి 17 నాటి సమావేశ మినిట్స్‌లో కేంద్ర జలశక్తి శాఖ స్పష్టంగా తెలియజేసింది. దీంతో ఆ మినిట్స్‌ను తప్పుబడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా సాగర్ డ్యామ్‌ను ఆక్రమించిన ఉదంతం ఏర్పాటు ఇరు ప్రదర్శనలతో నిర్వహించిన తెలంగాణ వాదనలను సరిగా చేయలేదని, తాము అంగీకరించని అంశాలను కూడా ఆమోదించినట్లుగా నమోదు చేసిన అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టులపై ప్రభుత్వ అభిప్రాయం తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని, దీనికి విరుద్ధంగా 15 ఔట్లెట్ల అప్పగింతకు అంగీకరించినట్లు మినిట్స్‌లో నమోదు చేసినట్లు లేఖలో నమోదు చేసింది. అదేవిధంగా ప్రొటోకాల్, 50:50 నిష్పత్తిలో నీటి వాటా, జల విద్యుత్తు ప్రాజెక్టులు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌లోని ఇతర అంశలపై తెలంగాణ ఆపరేషన్ చేసిన వాదనలను రికార్డు చేసి వాటిని కూడా మినిట్స్‌లో నమోదు చేయాలని కోరింది. ట్రిబ్యునల్ అవార్డు, ఆపరేషన్ ప్రొటోకాల్ ఖరారైన తర్వాతే ప్రాజెక్టుల స్వాధీనానికి చర్యలు చేపట్టాలని, అప్పటివరకు ప్రాజెక్టులను అప్పగించబోమని కేఆర్ఎంబీ 17వ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సాగర్ డ్యామ్‌పై సీఆర్ఎఫ్ బలగాలు అవసరం లేదు.



నేడు కేఆర్ఎంబీ కీలక సమావేశం

ప్రాజెక్టుల అప్పగింతకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర జలశక్తి శాఖ జనవరి 17న రెండు చర్చలతోపాటు కేఆర్ఎంబీకి మార్గదర్శకాలను జారీ చేసింది. ఆయా ప్రాజెక్టులు, ఔట్‌లెట్ల ఆపరేషన్ ప్రొటోకాల్ వంటి సాంకేతిక విషయాల గురించి చర్చించుకుని వారం రోజుల్లో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ఆ మార్గదర్శకాలను స్పష్టం చేసింది. దీంతో ఆపరేషన్ ప్రొటోకాల్ ఖరారుపై తెలంగాణ, ఏపీ ఈఎన్సీలతో కేఆర్ఎంబీ గురువారం కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. పూర్తి యాక్షన్‌ప్లాన్‌తో ఈ సమావేశానికి రావాలని రెండు అంచనాలకు సూచించింది. ఈ సమావేశానికి బహిష్కరించాలని రాష్ట్ర అధికారులు ముందుగా నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కేంద్ర జలశక్తి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖను కేఆర్ఎంబీకి కూడా అందజేసి అవే వాదనలు బోర్డుకు నివేదించాలని తెలంగాణ అధికారులు సిద్ధమైనట్టు సమాచారం.

## కేరళలో బిజెపికి బిగ్ బూస్ట్

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికలకు ముందు కేరళలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. కేరళ జనపక్షం (సెక్యులర్) చీఫ్, మాజీ ఎమ్మెల్యే పీసీ జార్జ్ తన పార్టీని భాజపాలో విలీనం చేశారు. తన కుమారుడు షాన్ జార్జ్, ఇతర నేతలతో కలిసి బుధవారం మధ్యాహ్నం కమలదళంలో చేరారు. కేరళ భాజపా రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జి ప్రకాశ్ జావడేకర్, ఇతర సీనియర్ నేతల సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకొన్నారు. పీసీ జార్జ్ సారథ్యంలోని కేరళ జనపక్షం (సెక్యులర్) పార్టీ భాజపాలో విలీనమైందని భాజపా జాతీయ కార్యదర్శి అనిల్ ఆంటోనీ వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతపై విశ్వాసంతోనే ఆయన తమ పార్టీతో కలిశారన్నారు. జనపక్షం విలీనం కేరళలో చారిత్రాత్మక పథానికి నాంది కానుందని.. ఇక్కడ భాజపా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com